Digital, tmedia.net.in

# టీ-మీడియా

ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 104
సంచిక : 225
పేజీలు : 3
మంగళవారం, ఏప్రిల్ 28, 2026

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN



## హైకోర్టు తీర్పు పాలేరులో బి.ఆర్.ఎస్ జెండా ఆవిష్కరణ

**టీ మీడియా, ఏప్రిల్ 27 ,కూసుమంచి:**కాళేశ్వరం ప్రాజెక్టు పై రేవంత్ రెడ్డి ప్రభుత్వం నియమించిన పీసీ ఘోష్ కమిషన్ నివేదికను తప్పు బట్టి స్టే విధించి తీర్పు చెప్పడం తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావుల నిజాయితీకి నిర్దర్శనమని భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు దాసరి బాలకృష్ణ కూసుమంచిమండల పార్టీ మాజీ అధ్యక్షులు ఎస్కే రంజాన్ కూసుమంచి మండల

మిగతా 3లో

# జనగణనకు సిద్ధం

### -ప్రభుత్వం-ప్రజల మధ్య వారధిగా మీడియా పాత్ర కీలకం

### -జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

**టీ మీడియా,ఏప్రిల్ 27, ఖమ్మం:**జిల్లాలో జన గణనను డిజిటల్ విధానంలో సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ లో జనగణన పై కలెక్టర్ మీడియా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మాట్లాడుతూలి 2017 బ్యాచ్ ఐఏఎస్ అధికారి అయిన తాను భూపాలపల్లి, జగిత్యాల, ములుగు జిల్లాల్లో పనిచేసి ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో విధులు నిర్వహిస్తున్నానని తెలిపారు. జిల్లాలో ప్రతి ప్రభుత్వ పథకం అర్హులైన వారికి పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.జనగణన ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, ముఖ్యంగా స్వీయ నమోదు ద్వారా ఖచ్చితమైన వివరాలు నమోదు చేయాలని ప్రజలను కోరారు.జన గణన రెండు దశల్లో జరుగుతుందని, మొదటి దశ హౌస్ లిస్టింగ్ లో స్వీయ గణన ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 2651 హౌస్ లిస్టింగ్ బ్లాకులు గుర్తించామని, ప్రతి బ్లాక్‌లో సుమారు 300 ఇళ్లు, 800 జనాభా ఉంటుందని వివరించారు. ఈ ప్రక్రియ కోసం 2669 మంది ఎన్యుమరేటర్లు, 485 మంది సూపర్వైజర్లను (రిజర్వ్‌తో సహా) నియమించామని తెలిపారు. స్వీయ నమోదు కోసం ఒవ.ఙవఅంబం.స్త్రశీజ.ఱఅ పోర్టల్‌లో కుటుంబంలోని ఒక సభ్యుడు లాగిన్ అయి వివరాలు నమోదు చేయవచ్చని తెలిపారు. నమోదు చేసే సమయంలో అత్యంత జాగ్రత్తగా వివరాలు నమోదు చేయాలని, ఒకసారి నమోదు చేసిన తరువాత సవరణకు అవకాశం ఉండదని సూచించారు. నమోదు చేసిన మొబైల్ నంబర్‌కు 11 అంకెల సంఖ్య వస్తుందని, ఆ సంఖ్యను ఎన్యుమరేటర్‌కు అందజేయాలని తెలిపారు.ఏవైనా తప్పులు ఉంటే ఎన్యుమరేటర్ ద్వారా మాత్రమే సవరించుకోవచ్చని స్పష్టం చేశారు. డిజిటల్ విధానంలో జరుగుతున్న ఈ జనగణనలో డేటా గోప్యతకు పూర్తి భద్రత ఉంటుందని, స్వీయ నమోదు ద్వారా వేగవంతంగా, ఖచ్చితమైన డేటా సేకరణ సాధ్యమవుతుందని చెప్పారు.జన గణన 2027 కోసం జిల్లాలో అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నాయని, స్వీయ నమోదు చివరి తేదీ మే 10 అని తెలిపారు. సాధారణంగా నివసించే ప్రదేశంలోనే ప్రజలు నమోదు కావాలని సూచించారు.ఉదయం ఉప ముఖ్యమంత్రి స్వీయ నమోదు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం, ప్రజల మధ్య మీడియా వారధిగా కీలక పాత్ర పోషిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు.వేసవి చర్యల ప్రణాళిక అమలు గురించి మాట్లాడుతూ, జిల్లాలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రజల కోసం ప్రధాన ప్రాంతాల్లో తాగునీరు, ప్యాకెట్లు అందుబాటులో ఉంచామని, వేడి ప్రభావం తగ్గించేందుకు అవసరమైన సూచనలు ప్రజలకు అందిస్తున్నామని చెప్పారు.ఆరోగ్యం, విద్య రంగాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని, సంక్షేమ హాస్టళ్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. ఫీల్డ్ స్థాయి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటా మని పేర్కొన్నారు.జిల్లాలో పెట్రోల్, డీజిల్ సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు లేవని, ఈ రోజు 110 లోడ్లు జిల్లాకు చేరాయని తెలిపారు. సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, లాజిస్టిక్ సమస్యలు రాకుండా అన్ని ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు.ఈ



సందర్భంగా మీడియా ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు జిల్లా కలెక్టర్ సమాధానాలు ఇచ్చారు.ఈ మీడియా సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, సీపీఓ, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## కొణిజర్లలో అగ్ని ప్రమాదం

### -50 క్వింటాళ్లకు పైగా మొక్కజొన్న దగ్ధం

**టీ మీడియా, ఏప్రిల్ 27, కొణిజర్ల:**ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలంలో సోమవారం చోటుచేసుకున్న అగ్ని ప్రమాదం రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగించింది. గుర్తు తెలియని వ్యక్తులు పొలాల్లో ఉన్న మొక్కజొన్న దంటుకు నిప్పు పెట్టినట్లు సమాచారం. దీంతో మంటలు ఒక్కసారిగా ఎగిసిపడి సమీప పొలాలకు వ్యాపించాయి.ఈ ఘటనలో కొమ్మిన్ని సుధాకర్‌కు చెందిన సుమారు 25 క్వింటాళ్లు, సామినేని అనంతరాములకు చెందిన మరో 25 క్వింటాళ్లు, ఒడ్డు రాములు మరియు బొడ్డు రాములకు చెందిన సుమారు 20 క్వింటాళ్ల మొక్కజొన్న కంకులు పూర్తిగా దగ్ధమైనట్లు తెలిసింది. అదేవిధంగా పొలాల్లో ఉన్న మోటార్ పైపులు, సాగునీటి సరఫరాకు ఉపయోగించే పైపులు కూడా మంటల్లో కాలిపోయాయి. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అయితే అప్పటికే భారీ నష్టం సంభవించింది.ఈ ఘటనపై రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణ సహాయం అందించాలని స్థానికులు కోరుతున్నారు. అధికారులు ఘటనపై దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.

## దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు

### - జిల్లా కలెక్టర్ అంకిత్

**టీ మీడియా,ఏప్రిల్27, భద్రాద్రి కొత్తగూడెం:**ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత కాలపరిమితిలో పరిష్కరించేలా వేగవంతమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, గృహ నిర్మాణ శాఖ పీడీ రవీంద్రనాథ్, కొత్తగూడెం ఆర్డీవోతో కలిసి కలెక్టర్ ప్రజల వినతులను స్వయంగా స్వీకరించారు.జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను లిఖితపూర్వకంగా సమర్పించగా, వాటిని శ్రద్ధగా విన్న కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు వెంటనే ఎండార్స్ చేసి తక్షణ నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ప్రజల



సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ప్రజావాణిలో స్వీకరించిన పలు దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రతి ఫిర్యాదుపై శాఖాధిపతులు వ్యక్తిగత పర్యవేక్షణ చేపట్టి, నిర్ణీత గడువులో పరిష్కారం అందించేలా చర్యలు పూర్తి చేయాలని, పెండింగ్ లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా సమర్థవంతమైన పరిపాలన అందించడంలో అధికారులు కట్టుబడి ఉండాలని తెలిపారు.

మిగతా 2లో



## రోడ్డు భద్రత మీ భవిషత్ కు భరోసా

**ఐ గోపాలకృష్ణ..**

**టీ.మీడియా,ఏప్రిల్27,చింతూరు:**రోడ్డు మీద ప్రయాణించేటప్పుడు రోడ్డు భద్రతా ప్రమాణాలను పాటిస్తే, అది మీ భవిషత్ కు, మీ మీ కుటుంబాలకు భరోసాగా ఉంటుందని, చింతూరు సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ సిహెచ్.గోపాలకృష్ణ అన్నారు. సోమవారం మండలంలోని చట్టి జంక్షన్ రోడ్డు వద్ద సిఐ గోపాలకృష్ణ ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించవద్దని, ఓవర్ స్పీడ్ డ్రైవింగ్ చేయవద్దని చెప్పారు. రోడ్డు పై ప్రయాణికులను ఎక్కించే, ప్రతీ ఆటో, కార్, జీపు తదితర ప్రతీ వాహనానికి తప్పక పత్రాలు ఉండాలన్నారు. అలాగే ప్రతీ డ్రైవర్, ఓనర్ తమ తమ వాహనాలకు పత్రాలు కలిగి ఉన్నట్లే, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. ప్రతీ ఒక్కరు రోడ్డు భద్రతా నియమ, నిబంధనలను పాటించి, సురక్షిత ప్రయాణాలకు పాటుపడాలని కోరారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేసినా, తగిన పత్రాలు లేని వాహనాలు తిప్పినా కేసులు నమోదు చేస్తామని సిఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ.సంతోష్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## హెచ్ పి పెట్రోల్ బంక్ వద్ద వాహనాల బారులు

**టి మీడియా ,ఏప్రిల్ 27, అశ్వరావుపేట:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం మందలపల్లి ఖమ్మం జాతీయ రహదారిపై హెచ్ పి ఆయిల్ బంక్ లో నిల్వలు లేక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు మరియు ఇంధనం కొరకు వాహనాలు రెండు కిలో మీటర్ల మేర బారులు తీరాయి ట్యాంకర్ల నుంచి అన్ లోడ్ అవుతున్న క్రమంలో రద్దీ పెరగడంతో ఎమ్మార్వో రంగంలోకి దిగారు ప్రతి వాహనానికి ?100 పెట్రోల్ కోత యంత్రాలకు డాక్టర్లకు 15 లీటర్ల డీజిల్ పంపిణీ చేయాలని ఆదేశించారు. అందరికీ సమానంగా అందేలాగా చర్యలు చేపట్టారు.

## కేంద్రప్రభుత్వం అసమర్ధతతో డీజిల్ కొరత

**కిసాన్ ఖేత్ జిల్లా నాయకులు దారావత్ భద్రునాయక్**

**టీ మీడియా,ఏప్రిల్27,సింగరేణి(కారేపల్లి):** కేంద్రప్రభుత్వ అసమర్ధత, ముందు చూపు లేక పోవటంతో రాష్ట్రంలో డీజిల్, పెట్రోల్ కొరత వచ్చిందని కిసాన్ ఖేత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు దారావత్ భద్రునాయక్ విమర్శించారు. కారేపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పంటలు కోతకు వచ్చిన దశలో యంత్రాలకు డీజిల్ అవసరమని ఈ సమయంలో అయిల్ కొరతతో కోత మిషన్లు నిలిచిపోయాయన్నారు.ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం, మొక్కజొన్న పంటలు డీజిల్ కొరతతో లారీలు రాక రైతు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్ళదిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎక్కడ చూచిన డీజిల్, పెట్రోల్ బంక్‌లలో నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయన్నారు.ఇప్పటికైన కేంద్ర ప్రభుత్వం స్పందించి డీజిల్ కొరత లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.



# సామ్రాజ్యవాద, మతోన్మాద శక్తుల గుప్పెట్లో దేశం

**-బి.వి. రాఘవులు విమర్శలు**



**టీ మీడియా ,ఏప్రిల్ 27 ,కొణిజర్ల:**దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థపై మతోన్మాద మరియు సామ్రాజ్యవాద శక్తులు ప్రభావం చూపుతున్నాయని సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యుడు బి.వి. రాఘవులు తీవ్రంగా విమర్శించారు. సోమవారం లాలాపురం గ్రామంలో సిపిఎం సీనియర్ నాయకుడు, అమరజీవి కామ్రేడ్ సంక్రాంతి మధుసూదన్‌రావు మొదటి వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం, ఇతర నాయకులు కూడా హాజరై మధుసూదన్‌రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బి.వి. రాఘవులు మాట్లాడుతూ, దేశాన్ని పాలిస్తున్న బీజేపీ ప్రభుత్వం మతోన్మాద విధానాలు అనుసరిస్తూ ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తోందని ఆరోపించారు. అమెరికా వంటి సామ్రాజ్యవాద దేశాల ప్రభావంలో భారత్ నడుస్తోందని విమర్శించారు. ప్రపంచవ్యాప్తంగా యుద్ధ వాతావరణం సృష్టిస్తూ చిన్న దేశాలపై ఆధిపత్యం చెలాయించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు.దేశంలో వ్యవసాయం సహా అనేక రంగాల్లో సంక్షోభ పరిస్థితులు నెలకొన్నాయని, పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగి ప్రజలపై భారం పెరిగిందని పేర్కొన్నారు. మహిళా బిల్లు విషయంలో కేంద్ర ప్రభుత్వం కపట వైఖరి అవలంబిస్తోందని ఎద్దేవా చేశారు.తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ, దేశంలో కుల, మత, వర్గ విభేదాలు పెంచుతూ ప్రజలను విడగొట్టే రాజకీయాలు జరుగుతున్నాయని విమర్శించారు. రైతులకు మద్దతు ధరలు ప్రకటించినప్పటికీ పూర్తిస్థాయిలో కొనుగోలు చేయకుండా నష్టపరుస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో మొక్కజొన్న కొనుగోళ్లలో సమస్యలు ఉన్నాయని తెలిపారు.కేరళలో రైతులకు మెరుగైన మద్దతు ధరలు కల్పించడం ద్వారా మంచి ఉదాహరణగా నిలిచిందని, ఇతర రాష్ట్రాలు ఆ విధానాలను అనుసరించాలని సూచించారు. దేశంలో రైతులు తీవ్ర సంక్షోభంలో ఉన్నారని, ఆత్మహత్యల పరిస్థితులు కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారసిపిఎం నేత విజ్జు కృష్ణన్ మాట్లాడుతూ, మధుసూదన్‌రావు పార్టీ నిర్మాణానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. కమ్యూనిస్టులు ఐక్యంగా ముందుకు సాగి ప్రజా సమస్యలపై పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ, మధుసూదన్‌రావు ఆశయాలు ప్రజా రాజకీయాలకు మార్గదర్శకమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఆ ఆశయాల దిశగా పనిచేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు పోతునేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తదితరులు, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వేడుకగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

**ముఖ్య అతిథి గాగుండాల కృష్ణ**

**టీ మీడియా,ఏప్రిల్ 27, ఖమ్మం:** బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆపార్టీ శ్రేణులు సంబరాలను వేడుకగా నిర్వహించారు.దీనిలో భాగంగా నగరంలోని 32,46 తదితర డివిజన్లలో నిర్వహించిన వేడుకల్లో పార్టీ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ హాజరై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పార్టీ జెండా లను ఆయన ఆవిష్కరించారు.అనంతరం కృష్ణ మాట్లాడుతూ ఏప్రిల్ 27 తెలంగాణ ఆత్మగౌరవ జెండా ఎగిరిన చారిత్రాత్మక రోజుఅని అసాధ్యమని అనుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును సుసాధ్యం చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీదే అని అన్నారు. 2001 ఏప్రిల్ 27న కేసీఆర్ ఎగురవేసిన గులాబీ జెండా, నేడు తెలంగాణ ప్రగతి, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందని అన్నారు.జెండా సాక్షిగా ప్రతీ ఒక్కరూ ప్రతిన బూని రానున్న ఎన్నికల్లో అధిక సీట్లు సాధించి తిరిగి కేసీఆర్ ను ముఖ్య మంత్రి చేసేందుకు ప్రతిన బూనాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ కూరాకుల నాగ భూషణం,పార్టీ నాయకులు కనకం భద్రయ్య, బొల్లేపల్లి విజయ్,గోధుమల శ్రీను,వేముల సత్యనారాయణ, ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.



# దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు

**ప్రజావాణిలో స్వీకరించిన కొన్ని దరఖాస్తులు**

1. దుమ్ముగూడెం మండలం చిన్న కమలాపురం గ్రామానికి చెందిన పూనెం ముత్తయ్య తన తండ్రి పేరుమీద ఉన్న పట్టాదారు భూమిలో 5.48 సెంట్లు తన పేరుమీదకు మార్పిడి చేయాలని దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. చలాన్ కట్టినప్పటికీ పట్టా మంజూరు కాలేదని చేసిన దరఖాస్తు పరిశీలించిన కలెక్టర్ తగు చర్యల కోసం సంబంధిత సి సెక్షన్ సూపరింటెండెంట్‌కు ఎండార్స్ చేశారు.2. పాల్వంచ 44వ డివిజన్ గాంధీనగర్‌కు చెందిన వీరమల్ల దుర్గారాణి ఇంటి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నానని, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని, తాను డిగ్రీ , ఐటీఐ పూర్తి చేసిన నేపథ్యంలో ఉపాధి కల్పించాలని కోరుతూ చేసిన దరఖాస్తును కలెక్టర్ పరిశీలించి తగు చర్యలు నిమిత్తం ఉపాధి కల్పనాధికారికి ఎండార్స్ చేశారు.3. పాల్వంచ మండలం సత్యనారాయణపురం గ్రామానికి చెందిన కృష్ణ తన ఆధీనంలో ఉన్న 8 ఎకరాల భూమిలో 2016లో 6 ఎకరాలు, ఇటీవల మిగిలిన 2 ఎకరాలు ఫారెస్ట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారని, జీవనాధారం కోల్పోయానని వాపోయారు. తనకు భూమి తిరిగి ఇవ్వాలని కోరుతూ చేసిన దరఖాస్తును కలెక్టర్ పరిశీలించి పాల్వంచ ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్కు ఎండార్స్ చేశారు.4. భద్రాచలం పట్టణానికి చెందిన నొల్లి గోవిందమ్మ (భర్త: నొల్లి ప్రసాద్) గత 25 సంవత్సరాలుగా అద్దె ఇంట్లో నివసిస్తున్నామని, ఇప్పటివరకు సొంత ఇల్లు లభించలేదని తెలిపారు. తన భర్త 89% అంగవైకల్యంతో బాధపడుతున్న నేపథ్యంలో గృహం మంజూరు చేయాలని కోరుతూ చేసిన దరఖాస్తును కలెక్టర్ పరిశీలించి హౌసింగ్ పీడీకి ఎండార్స్ చేశారు.5. కొత్తగూడెం విద్యానగర్ కాలనీ 5వ వార్డుకు చెందిన లంక లీలా వితంతు పెన్షన్ కోసం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నప్పటికీ, వెరిఫికేషన్ పూర్తయ్యినా ఇప్పటివరకు పెన్షన్ మంజూరు కాలేదని తెలిపారు. కుటుంబ పోషణ భారంగా మారిందని పేర్కొంటూ త్వరగా వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరిన దరఖాస్తును కలెక్టర్ తగు చర్యల నిమిత్తం డిఆర్డిఓకు ఎండార్స్ చేశారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సింగ్ వృత్తి పవిత్రమైంది.. బాధ్యతతో నిర్వర్తించాలి

**• జిల్లా వైద్య శాఖ అధికారి డా.తుకారాం రాథోడ్**

**టీ మీడియా,ఏప్రిల్27, భద్రాచలం**

నర్సింగ్ వృత్తి ఎంతో పవిత్రమైందని, అంకిత భావం, బాధ్యతతో నిర్వహించాలని జిల్లా వైద్యశాఖ అధికారి డా.తుకారాం రాథోడ్ అన్నారు. భద్రాచలంలోని మారుతి నర్సింగ్ కళాశాల ప్రాంగణంలో బిఎస్సీ నర్సింగ్ పూర్తి చేసిన విద్యార్థినులకు ఫేర్వెల్ ఫంక్షన్, 7వ సెమిస్టర్ విద్యార్థులకు 'థ్యాంక్స్ గివింగ్' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డా.తుకారాం రాథోడ్ పాల్గొని మాట్లాడుతూ. ప్రభుత్వం, ప్రైవేట్ రంగాలలో అపారమైన ఉద్యోగావకాశాలు ఉన్నాయని, నైపుణ్యత పెంచుకుని విదేశాలకు వెళ్ళుటకు నర్సింగ్ విద్యార్థినులు చొరవ చూపాలని ఆయన తెలియజేశారు. క్యాంపస్ సెలక్షన్లో ఎంపికైన 54 మంది విద్యార్థులను ఆయన అభినందించినారు. ఈ సందర్భంగా మారుతి నర్సింగ్ కళాశాల కరస్పాండెంట్ డా.ఎస్.ఎల్.కాంతారావు మాట్లాతూ బిఎస్సీ (నర్సింగ్) కోర్సు పూర్తి చేసిన వెంటనే విద్యార్థులకు క్యాంపస్ సెలక్షన్స్ నిర్వహించి, 54 మంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించామని, కిమ్స్ హాస్పిటల్ హైదరాబాద్ నందు 13 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనారని అన్నారు. ప్రాచి గ్లోబల్ హాస్పిటల్ హైదరాబాద్ లో 16 మంది విద్యార్థులు, ప్రతిమ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కరీంనగర్ లో 25 మంది విద్యార్థినులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు తెలిపారు. అనంతరం ఉద్యోగాలకు ఎంపికైన నర్సింగ్ విద్యార్థినులు మాట్లాడుతూ మేము మారుమూల గిరిజన ప్రాంతంలోని అతి నిరుపేద కుటుంబాల నుండి వచ్చి నర్సింగ్ విద్యను అభ్యసించి ఉద్యోగాలు పొందడం ఆనందంగా ఉందని అన్నారు.





## బావిలో పడి బాలుడు మృతి

**టీ మీడియా,ఏప్రిల్27,సింగరేణి(కారేపల్లి):** ప్రమాదావశాత్తు బావిలో పడి బాలుడు మృతి చెందిన ఘటన కారేపల్లి మండలం పేరుపల్లిలో సోమవారం చోటుచేసుకుంది.గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెల్పిన వివరాలు ఇలా ఉన్నాయి.పేరుపల్లిలో ఫీల్డ్ అసిస్టెంట్ గా పని చేస్తున్న బచ్చలకూరి వెంకన్న-మంజుల దంపతుల కుమారుడైన బచ్చలకూరి దీపక్ శ్రీనాథ్(10) 5వ తరగతి చదువుతున్నాడు.వేసవి సెలవులు కావటంతో అమ్మ మంజులతో కలిసి మేకలు కాయటానికి గ్రామ సమీపంలోకి వెళ్ళాడు.మేకలు కాస్తుండగా మంచి నీరు అవుతున్నాయని తల్లితో చెప్పటంతో బావి దగ్గరకు వద్దు నీకు ఈత రాదని ఇంటికి వెళ్ళుమని తల్లి చెప్పింది. బావి వద్ద దూరం నుండి నీళ్లు తాగుతానని చెప్పిన దీపక్ శ్రీనాథ్ బావి వద్దకు వచ్చి నీళ్లు త్రాగే క్రమంలో జారి బావిలో పడి పోయాడు. నీళ్ల కోసం వెళ్లిన కొడుకు ఎంతకి రాక పోవటంతో బావి వద్దకు వచ్చిన తల్లికి కొడుకు శవమై కనిపించటంతో కేకలు వేసింది చుట్టు పక్కల వారు వచ్చి బాలుడిని బయటకు తీయగా అప్పటికే మృతి చెందాడు. మృతుడి దీపక్ శ్రీనాథ్‌కు ఇద్దరు అక్కలు ఉన్నారు.అల్లారు ముద్దుగా పెంచుకుంటున్న ఒక్కగా నొక్క కొడుకు బావి బలి తీసుకుందని తల్లిదండ్రులు విలపిస్తున్న తీరు అక్కడి వారిని కలచి వేసింది.



## ఎరువుల దుకాణాల బందు విజయవంతం.

**టీ మీడియా ,ఏప్రిల్ 27 ,కూసుమంచి:**డీలర్లపై ఎరువులు ,పురుగు మందుల స్టాక్ పాయింట్ నుండి తీసుకురావడానికి రవాణా ఖర్చులు డీలర్ల పై వేయడంతో నిరసిస్తూ కూసుమంచి మండలంలోని పురుగుల మందులు ,ఎరువుల దుకాణ యజమానులు సోమవారం షాపులు బంద్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఫెర్టిలైజర్ షాప్ అసోసియేషన్ ఈసీ మెంబర్ ఎండి రంజాన్ అలీ మాట్లాడుతూ కంపెనీలు ఎరువులు, పురుగు మందుల విషయంలో ఏదో ఒక లింకు పెట్టడాన్ని స్వస్తి పలకాలని ఆయన డిమాండ్ చేశారు. మండల డీలర్ల సంఘం అధ్యక్షులు ఇంటూరి నారాయణ మాట్లాడుతూ కంపెనీ లు అవలంబిస్తున్న విధానం తో రైతులపై భారం పడుతుందని,అన్నారు. ఈ కార్యక్రమంలో డీలర్లు శ్యాంసుందర్ రెడ్డి, కన్నయ్య ,తిరుపతిరావు, కూరపాటి సందీప్ ,హరీష్, చెన్నారెడ్డి ,సుధీర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల రాష్ట్రవ్యాప్తంగా బంద్‌కు పిలుపు

### -సింగరేణి మండలంలో విజయవంతం

**టీ మీడియా,ఏప్రిల్27,సింగరేణి(కారేపల్లి):**ఖమ్మం జిల్లా సింగరేణి మండలం లో తెలంగాణ ఫెర్టిలైజర్స్, పేస్టిసైడ్ అండ్ సీడ్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 27న రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన బంద్ పిలుపు లో భాగంగా సింగరేణి మండలంలో ఎరువుల దుకాణాలు బంద్ విజయవంతమైంది.తమ సమస్యలతో పాటు ,రైతుల సమస్యల పరిష్కారం, ప్రయోజనాల కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంఘ నాయకులు తెలిపారు.ఎరువుల సరఫరాలో రవాణా చార్జీల భారం దుకాణదారులపై పడకుండా ప్రభుత్వం హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.కంపెనీలే నేరుగా దుకాణాలకు ఎరువులు సరఫరా చేయాలని, అదనపు కిరాయిల భారం లేకుండా చూడాలని కోరారు.అలాగే ఎరువుల కొనుగోలుకు లింకులు విధించడం వల్ల రైతులు, డీలర్లపై అదనపు భారం పడుతోందని విమర్శించారు. లింకులు లేకుండా ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచాలని, వ్యవసాయ సీజన్‌కు సరిపడా ఎరువులను కొరత లేకుండా ప్రైవేట్ దుకాణాలకు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని, లేకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బంద్ కారణంగా మండలంలోని పలు దుకాణాలు బంద్ లో పాల్గొనగా, వ్యవసాయ కార్యకలాపాలు నిలిచిపోయాయి.ఈ కార్యక్రమంలో డీలర్లు సురేందర్ మనియార్, రావూరి కిషన్ రావు, భాగం నాగేశ్వరావు, అజ్మీరా నాగేశ్వరావు, అజ్మీర నరేన్, ముక్క సీతారాములు, కాటేపల్లి కార్తీక్, ఆంగోత్ వినోద్ కుమార్, గుగులోత్ మోహన్, గణేష్ , రైతులు తదితరులు పాల్గొన్నారు.





## తాళం వేసిన ఇళ్లే లక్ష్యంగా దొంగతనాలు

### -కారేపల్లి పోలీసులు విజయం

**టీ మీడియా,ఏప్రిల్27,సింగరేణి(కారేపల్లి):**ఖమ్మం జిల్లాలో రాత్రివేళల్లో తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకుని వరుసగా దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడిని సీసీఎస్, కారేపల్లి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.ఈ విషయాన్ని కారేపల్లి ఎస్సై బైరు.గోపి వెల్లడించారు.నిందితుడి వద్ద నుంచి సుమారు 3 తులాల బంగారం,20 తులాల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.కారేపల్లి ఎస్సై బైరు గోపి తెలిపిన వివరాల ప్రకారం, ఖమ్మంలోని ఖిల్లా బజార్‌కు చెందిన యండి మతిన్ 6 చోరీల కేసుల్లో ప్రధాన నిందితుడని, కారేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు కేసులు నమోదయ్యాయి అన్నారు. అదనంగా మధిర, బోనకల్, పెద్దపల్లి ప్రాంతాల్లో ఒక్కొక్క కేసు నమోదయ్యాయి అన్నారు.ఈ కేసులపై సాంకేతిక పరిజ్ఞానంతో దర్యాప్తు జరిపామని, నిందితుడిని కారేపల్లి ఆటో స్టాండ్ వద్ద గుర్తించి అరెస్ట్ చేసినట్లు తెలిపారు.



## అండర్ జి పనులు వెంటనే పూర్తి చేయాలి

### -సెక్రెటరీ చెరుకూరి కోటేశ్వరావు

**టీ మీడియా, ఏప్రిల్ 26, ఖమ్మం :** ఖమ్మం పట్టణంలో అగ్రహారం రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి పనులు వెంటనే ప్రారంభించేలా చూడాలని కోరుతూ గౌరవ మంత్రి వర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వర రావు వినతి పత్రం ఇచ్చినారు అండర్ గ్రౌండ్ లేకపోవడం వల్ల ఖమ్మం నగరంలోకి కిలోమీటర్ల కొద్దీ దూరం రావలసిన పరిస్థితి ఉండడం జరుగుతుంది కాబట్టి అండర్ బ్రిడ్జి పనులు త్వరగా చేయవలసిందిగా కోరుతున్నారు రాష్ట్ర ఐ ఎన్ టి యు సి ఆర్గనైజర్ సెక్రటరీ చెరుకూరి కోటేశ్వరరావు మరియు 16 డివిజన్ కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు సీనియర్ లీడర్ మండపు బ్రహ్మ రెడ్డి అగ్రహారం పట్టణ ప్రజలు పాల్గొని వినతిపత్రం అందించారు

## ఎరువులు, విత్తనాల దుకాణాల బంద్ విజయవంతం

### -డీలర్ల డిమాండ్లపై ప్రభుత్వం స్పందించాలని కోరింపు

**టీ మీడియా, ఏప్రిల్ 27, కొణిజర్ల:**తెలంగాణ రాష్ట్ర ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పిలుపు మేరకు సోమవారం రాష్ట్రవ్యాప్తంగా ఎరువులు, విత్తనాలు, పురుగుల మందుల దుకాణాల బంద్ విజయవంతంగా జరిగింది. కొణిజర్ల మండలంతో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాలు, మండలాలు, గ్రామాల్లో డీలర్లు స్వచ్ఛందంగా దుకాణాలను మూసివేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీలర్లు తమ దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ఎరువుల ఉచిత రవాణా సౌకర్యాన్ని అందరికీ తప్పనిసరిగా కల్పించాలి, లింక్ సిస్టమ్‌ను రద్దు చేసి ముందస్తు అనుబంధాలు లేకుండా సరఫరా జరగాలని కోరారు. అలాగే ఎరువుల డీలర్ల కమీషన్ (మార్జిన్) పెంపు, ఎక్స్‌పైరీ స్టాక్స్, శాంపిల్స్, కొత్త చట్టాల పేరుతో నమోదవుతున్న కేసులు, విధిస్తున్న శిక్షలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.కొణిజర్ల మండలంలో బంద్‌కు డీలర్లు పూర్తి స్థాయిలో మద్దతు తెలుపుతూ రోజంతా దుకాణాలను మూసివేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం స్పందించే వరకు పోరాటం కొనసాగుతుందని డీలర్ల ప్రతినిధులు స్పష్టం చేశారు. రైతులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటూనే తమ న్యాయమైనహక్కుల సాధన కోసం ఈ నిరసన చేపట్టినట్లు అసోసియేషన్ పేర్కొంది. రాష్ట్రవ్యాప్తంగా డీలర్లు ఐక్యంగా నిలవడం బంద్ విజయానికి ప్రధాన కారణంగా కనిపించింది.






## ఎంపీఓ రవీంద్ర ప్రసాద్ జన్మదిన వేడుకలు

### -ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహణ

**టీ మీడియా,ఏప్రిల్ 27,సింగరేణి (కారేపల్లి):**ఖమ్మం జిల్లా సింగరేణి మండల కేంద్రంలో ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్ జన్మదిన వేడుకలు సింగరేణి మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సింగరేణి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ సభ్యులతో కలిసి ఎంపీఓకు శాలువా కప్పి సన్మానించి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.జర్నలిస్టులు సమిష్టిగా నిర్వహించిన ఈ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది.ప్రెస్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ, మండలంలో ఎంపీఓగా రవీంద్ర ప్రసాద్ ప్రజలకు అందుబాటులో ఉంటూ, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ మంచి పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. ప్రజలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో సింగరేణి ప్రెస్ క్లబ్ సభ్యులు టీ మీడియా విలేకరి భాగం నాగేశ్వరరావు, సిటీ న్యూస్ ప్రతినిధి తోకల సతీష్, నిర్భయ వార్త విలేకరి ఆదర్ల నాగరాజు, ఖమ్మం టీవీ(తేజ) విలేకరి భయ్యా నాగేశ్వరావు తదితర ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## గిరిజన గురుకుల విద్యార్థినికి విశ్వవిద్యాలయంలో ప్రవేశం



**టీ మీడియా, ఏప్రిల్ 27, కొణిజర్ల:**తనికెళ్లలోని తెలంగాణ గిరిజన గురుకుల సంక్షేమ డిగ్రీ కళాశాలలో మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని పాయం స్వచ్ఛతకు బెంగళూరులోని అజీమ్ ప్రేమ్జీ విశ్వవిద్యాలయంలో పీజీ (ఎంఏ ఎడ్యుకేషన్) కోర్సులో ప్రవేశం లభించడం విశేషంగా నిలిచింది.
ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె. రజనీ మాట్లాడుతూ, కళల విభాగానికి చెందిన ఈ విద్యార్థిని కృషి, పట్టుదలతో ఉన్నత విద్యలో అడుగుపెట్టడం ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. ఆమె భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.విద్యార్థిని సాధించిన విజయంపై కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి. రాజేశ్వరి, అంతర్గత నాణ్యత హామీ విభాగం సమన్వయకర్త డా. కె.పీ. ఐశ్వర్య, వృత్తి మార్గదర్శక కేంద్ర సమన్వయకర్త దీప్తి సహా అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

## హైకోర్టు తీర్పు పాలేరులో

### బి.ఆర్.ఎస్ జెండా ఆవిష్కరణ

పార్టీ నాయకులు అద్దంకి ఉపేంద్ర చారి అన్నారు.పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని (25 సంవత్సరాలు పూర్తి ) పురస్కరించుకొని అసెంబ్లీ నియోజక వర్గ కేంద్రం పాలేరులో సోమవారం పార్టీ అధ్యక్షులు దాసరి బాలకృష్ణ పార్టీ జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణ ఎస్.కె రంజాన అద్దంకి ఉపేంద్ర చారి మాట్లాడుతూ స్వరాష్ట్ర ఏర్పాటు కోసం తన ప్రాణాలను సైతం లెక్క చేయక చావు నోట్లోకి వెళ్లి ప్రాణాలతో బయటపడిన కెసిఆర్ రాష్ట్రాన్ని సాధించి, తెలంగాణ రాష్ట్ర పితామహుడిగా నిలిచారని అభివర్ణించారు.కే సీ ర్ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా అన్ని రంగాల అభివృద్ధితో ఆ కలలను సాకారం చేసి, తెలంగాణ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారని అభివర్ణిస్తూ కొనియాడారు. కాలేశ్వరం ప్రాజెక్టు పై కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం వేసిన పిసి ఘోష్ కమిషన్ నివేదికను హైకోర్టు తప్పు బట్టి స్టే విధించడం చూస్తేనే కాంగ్రెస్ రాజకీయ కుట్ర కక్షసాధింపు చర్యలు ఏ పాటివో ప్రజలకు అర్థమవుతున్నాయని వారు విమర్శించారు.. కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో లక్షలాది ఎకరాల బీడు భూములకి నీరు అందించి పాడి పంటలతో సస్యశ్యామలం చేసి కేసిఆర్, హరీష్ రావు లు రైతు పక్షపాతిగా నిలిచారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ అనుబంధ కూసుమంచి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గోపి రాము పాలేరు గ్రామ యువజన విభాగం అధ్యక్షులు శీలం రవి ,,,పాలేరు ,,,గ్రామ పార్టీ నాయకులు నిమ్మల నరసింహారావు పోలే బోయిన మలుసూరు తో పాటు దాసరి వెంకన్న ,అశోక్ ,పుసులూరి శివ తదితరులు పాల్గొన్నారు.